ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరా శాస్త్రి

సంపుటి: 13 సంచిక 224 * సికిందరాబాద్ 7—6—1973 గురువారం * 6 పేజీలు: 14 పైసలు

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విదేశం ద్వారా
ఒక నెలకు	4-30	5-00	5-70
మూడు నెలలకు	12-85	15-00	17-10
అర్ధ సంవత్సరానికి	25-70	30-00	34-20
సంవత్సరానికి	51-35	60-00	68-40

వివరాలకు :- సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికిందరాబాద్ (ఆం ప్ర)

సుగుణ మోటార్సు అండ్ పంపులు
ఒకసంవత్సరంగ్యారంటీ * ఫోన్. 74808
SUGUNA
నకిలీలను చూసి మోసపోకండి
ది సన్ యింజినీరింగు కంపెనీ
138. రాష్ట్రపతిరోడ్డు. సికిందరాబాదు-3

హిందూ మహాసముద్ర ప్రాంతాన్ని శాంతిమండలం చేయడానికి కృషి

భారత, ఆస్ట్రేలియా ప్రధానుల మధ్య సంపూర్ణ ఏకాభిప్రాయం

అగ్రరాజ్యాలు తమ బాధ్యతలను నిర్వర్తిస్తాయని సంయుక్త ప్రకటనలో ఆశాభావ వ్యక్తీకరణ

న్యూఢిల్లీ: జూన్ 6 (యు.ఎన్.ఐ., పిటిఐ)

హిందూమహాసముద్రాన్ని శాంతి మండలంగా ఉంచాలన్న తమ అభిప్రాయాన్ని భారత- ఆస్ట్రేలియాలు పునరుద్ఘాటించాయి.

ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలను, పోటీలను అంతరింప జేయడానికి ఆగ్నేయాసియాలోని ఇతరదేశాలతోకలసి కృషి చేయాలని ఉభయదేశాలు అంగీకరించాయి

తమమధ్య ఆర్థిక వ్యాపార సంబంధాలను విస్తృతపరచుకోవడానికి ఉభయ దేశాలమధ్య అంగీకారం కుదిరింది

ఆస్ట్రేలియా ప్రధాని విట్లామ్ భారత పర్యటన అనంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో పై విషయాలు పేర్కొన్నారు

అంతర్జాతీయ రాజకీయ, ఆర్థికసమస్యలపై భారత ప్రధాని శ్రీమతి ఇందిర ఆస్ట్రేలియా ప్రధాని విట్లామ్‌లమధ్య చాలావరకు ఏకీభావం ఉన్నట్లుకూడా ఈ ప్రకటనలో తెలిపారు

అభివృద్ధిచెందిన దేశాలకు అభివృద్ధి చెందుతున్న దేశాలకుమధ్య అగాధం పెరుగుతూ పోవడంపట్ల, పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితి పట్ల ఉభయ దేశాల ప్రధానులు ఆందోళన వ్యక్తం చేసారు అంతర్జాతీయాభివృద్ధి సూతంగింది అభివృద్ధి చెందిన దేశాలు తమ బాధ్యతలను క్రమంగా నిర్వహిస్తాయని వారు ఆశాభావం వెలిబుచ్చారు

వాతావరణంలో అణుక్షత పరీక్షల పట్ల ఉభయ ప్రధానులు తమ పూర్తి వ్యతిరేకతను వ్యక్తంచేసారు

వియత్నాం యుద్ధాన్ని పరిసమాప్తం చేయడానికి, ఇండో-చైనా రాజ్యాలన్నింటిలో శాంతిస్థాపనకు పారిస్ ఒప్పందాన్ని త్రికరణశుద్ధిగా అమలు జరపాలని వారు కోరారు

భారత ప్రధాని శ్రీమతి ఇందిర ఉపఖండంలో ఇటీవలి పరిణామాలను గురించి వివరించినపుడు భారత-బంగ్లాదేశ్ సంయుక్త ప్రకటనను ఆస్ట్రేలియా ప్రధాని స్వాగతించారు త్వరలోనే ఉపఖండంలో మామూలు పరిస్థితి నెలకొంటుందని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు

హిందూ మహాసముద్రానికి సంబంధించి బహుళరాజ్య సమితి అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు పట్ల ఉభయ నాయకులు సంతృప్తి ప్రకటించారు.

ఐక్యరాజ్య సమితి నియమావళిలోని ఆశయాలు, సూత్రాలపట్ల ఉభయ ప్రధానులు తమ విశ్వాసాన్ని పునరుద్ఘాటించారు సమితిలో ముఖ్యంగా భద్రతా మండలిలో ఒకరితో ఒకరు బాగా సహకరించుకోవాలని ఉభయ ప్రధానులు అభిప్రాయం వ్యక్తం చేసారు ప్రస్తుతం ఈరెండు దేశాలు భద్రతా మండలిలో సభ్యత్వం కలిగి ఉన్నాయి.

ఆస్ట్రేలియా ప్రధాని గఫ్‌విట్లాం నాలుగు రోజులపాటు భారతదేశ పర్యటన కార్యక్రమాన్ని పూర్తిగావించుకొని నేడు స్వదేశానికి బయలుదేరారు

విట్లాం దంపతులకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, తదితర మంత్రులు దౌత్యాధికారులు విమానాశ్రయం వద్ద వీడ్కోలు చెప్పారు.

ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ విట్లాం ఆయన సతీమణితో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ

ఆస్ట్రేలియా ప్రధాని ఆహ్వానానికి ఇందిర అంగీకారం

న్యూఢిల్లీ, జూన్ 6 (పిటిఐ)

ఆస్ట్రేలియా సందర్శించ వలసిందన్న ఆహ్వానాన్ని ప్రధాని ఇందిరాగాంధీ అంగీకరించారు.

వస్తుతం మనదేశంలో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని భారత ప్రధానిని ఆహ్వానించారు. ప్యూటన తేదీత ర్వాత నిర్ణయిస్తారు

ప్రధానికి కామకోటి పీఠాధిపతి ఆశీస్సులు

న్యూఢిల్లీ, జూన్ 6 (పిటిఐ)

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు కంచికామకోటి పీఠాధిపతి శ్రీ జయేంద్ర సరస్వతి స్వామిని సందర్శించి ఆశీస్సులు పొందారు.

స్వామినాథస్వామి దేవాలయంలో ఉన్న శంకరాచార్యులను దర్శించి ప్రధాని కొంత సేపు అక్కడే కూర్చున్నారు

ఉపరాష్ట్రపతి శ్రీ జి యస్ పాఠక్ కూడా స్వామిని సందర్శించారు

నిన్న పూరీ శంకరాచార్యులు, కృష్ణ మఠం ఆచార్యులు కామకోటి పీఠాధిపతిని కలుసుకున్నారు.

గోవధ నిరోధం సమస్యను దర్శించారా అని విలేకరులు ప్రశ్నించగా మత విషయాలు మాత్రమే మాట్లాడామని స్వామి చెప్పారు.

12న సరీన్ ఢిల్లీపయనం

హైదరాబాదు, జూన్ 6

గవర్నర్ సహచారు శ్రీ సరీన్ యీనెల 12 వ తేదీన ఢిల్లీ వెడతారు 15 వ తేదీన తిరిగి నగరానికి వస్తారు

భారత, బంగ్లాదేశ్ సంయుక్తప్రకటనకు విట్లామ్ ప్రశంస

న్యూఢిల్లీ, జూన్ 6 (పిటిఐ)

భారతబంగ్లాదేశ్ సంయుక్త ప్రకటన "నిర్మాణాత్మకమైన పతిపాదన"అనిఆస్ట్రేలియా ప్రధాని విట్లామ్ ప్రశంసించారు

ఈ సమస్యలో అనేక క్లిష్టమైన అంశాలు ఇమిడి ఉన్నాయని అయితే భారత ఉపఖండంలో సంబంధాల పెరుగుదలకు సుస్థిరశాంతికి దోహదం చేకూరగలదని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

భారత ఆస్ట్రేలియా ప్రధానుల సంయుక్త ప్రకటనలో పైవాక్యం ఉన్నది

సిమా ఒప్పందం తుదిరూపప్రకటనుండి ఇప్పటివరకు ఉపఖండంలో సంభవించిన పరిణామాలను శ్రీమతిఇందిరాగాంధీ ఆస్ట్రేలియా ప్రధానికి వివరించారు ఉపఖండంలోని అన్నిదేశాలమధ్య సత్సంబంధాలకై భారతదేశం జరిపినయత్నాలనుకూడా ఆమె వివరించారు

బంగ్లాదేశ్‌కు బొగ్గు, సిమెంటు, ఇనుము సరఫరాకు అంగీకారం

ఉభయదేశాల మంత్రుల ఒడంబడిక అంశంపై మధ్య నూతన వాణిజ్య చర్చలు కొనసాగింపు

న్యూఢిల్లీ జూన్ 6 (పిటిఐ)

భారతదేశం బంగ్లాదేశ్‌కు బొగ్గు, సిమెంటు దుక్కఇనుము ఎంతెంత పరిమాణంలో సరఫరా చేయాలన్న అంశంపై ఉభయదేశాలమధ్య సాగుతున్న వాణిజ్య చర్చల సందర్భంగా ఒప్పందం కుదిరినది

నూలు, వస్త్రాల విషయంలో కొన్ని ఇబ్బందులున్నాయి. వాటిని అధిగమించడానికి ప్రయత్నిస్తున్నారు

చర్చలు భారత వాణిజ్యమంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయ బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి శ్రీ ఎ. పి. ఎం. ఉమరుజ్జమాన్ మధ్య జరుగుతున్నాయి

ఈ రోజు రాత్రి ఆతర్వాత శనివారం కూడా చర్చలు జరుగుతాయి ఈ మధ్యన రెండురోజులు ఉభయులూ ఇక్కడ ఉండడము లేదు

ఉభయ దేశాలమధ్య ఇప్పుడు న్నవాణిజ్య ఒడంబడిక జూన్ 27తో పూర్తి అయిపోతుంది. కొత్త ఒడంబడికకుదుర్చుకొనటానికిగాను ప్రస్తుత ఒడంబడికను మరో మూడు మాసాలు పొడిగించవచ్చు

ముజఫర్ అహమద్‌కు అస్వస్థత

కలకత్తా జూన్ 6 (యు ఎన్ ఐ)

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీనాయకుడు శ్రీ ముజఫర్ అహమద్ అస్వస్థులు కాగా ఆసుప త్రిలోచేర్చారు. ఆయన ఆరోగ్యం మరింత విషమించినట్టు పార్టీ వర్గాలవారు తెలిపారు

బురుండీ ప్రధాని బర్తరఫ్

బుజుమ్‌బురా జూన్ 6 (ఎ ఎఫ్ పి)

బురుండీ ప్రధాని అల్బిన్‌నామాయాను రాజ్యాధినేత కర్నల్ మిచెల్ మిచామ్‌బెరో బరతరఫ్ చేసినట్టు నేడు జారీఅయిన అధికార ప్రకటన పేర్కొంటున్నది ప్రాదేశిక సమగ్రత పరిరక్షణ ప్రస్తుత పరిస్థితులలో తన ఒకే నాయకత్వంక్రింద ఉండడం అవసరమైనందున ఈ చర్యగైకొన్నట్టు అధికార ప్రకటన వివరించింది నామాయా దేశీయాంగమంత్రి పదవి అధికారపక్ష ప్రధానకార్యదర్శి పదవి నుండి కూడా బర్తరఫ్ అయినారు.

కేంద్ర మాజీ ఉపమంత్రి డి.ఎస్.రాజు కాలధర్మం

రాజమండ్రి, జూన్ 6 (పిటిఐ)

కేంద్ర ఆరోగ్య, రక్షణ శాఖల మాజీ ఉపమంత్రి డాక్టర్ డి ఎస్ రాజు నేడు వేకువఝామున విశాఖపట్నంలోనిఓసెప్ నర్సింగ్ హోమ్‌లో కాలధర్మంచెందారు

అంత్యక్రియలకై ఆయన భౌతిక దేహాన్ని ఇక్కడికి మూడుమైళ్లదూరంలో ఆయన స్వగ్రామం మెమ్మూరుకు తీసుకు వచ్చారు,

ఆయన వయసు 70 సంవత్సరాలు ఆయనకు ఒకపుత్రుడు, ముగ్గురుపుత్రికలు ఉన్నారు.

1957 1972 1967 ఎన్నికలలో రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం నుండి డాక్టర్ రాజు లోక్‌సభకు ఎన్నికైనారు. ప్రతిపక్ష కాంగ్రెస్ రాష్ట్రశాఖకు ఆయన కొంతకాలం అధ్యక్షుడుగాఉన్నారు

విశాఖపట్నం జిల్లాలో కోరుకొండవద్ద సైనిక పాఠశాల స్థాపనలోను కాకినాడలో రంగారాయ మెడికల్ కాలేజీ స్థాపనలోను ఆయన ఎంతో కృషిచేశారు

కర్నూలు రాజధాని అయిన అన్ని వర్గాల వారి గౌరవాన్ని పొందారు.

రాష్ట్ర సమస్య పరిష్కారానికి రాజమల్లు పథకం

ప్రధాని శ్రీమతి గాంధీకి వివరణ

న్యూఢిల్లీ జూన్ 6 (పిటిఐ,యు ఎన్ ఐ) తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె రాతిమల్లు నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకున్నారు

ఆంధ్ర తెలంగాణా ఉభయ ప్రాంతాలలోను ప్రజాభిప్రాయం సమైక్యరాష్ట్రానికి అనుకూలంగా మారినదని ఆయన ప్రధానికి చెప్పినట్లు తెలుస్తున్నది

మల్కీజిల్ ధనలక్ష్మి దుర్వినియోగం చేసి ఉత్తర ప్రదేశ్ రాజస్థాన్ మహారాష్ట్ర మైసూర్ రాష్ట్రాలలోఉన్న మాదిరిగా డివిజనల్ కమిషనర్‌ల అధీనంలో పాలనా డివిజన్లను ఏర్పాటు చేయడానికి ఇది తగిన సమయమని ఆయన చెప్పారు. ఇలాచేసే ఉద్యోగాల అభివృద్ధి పనుల విషయంలో స్థానిక ప్రజల ప్రయోజనాలకు రక్షణ ఏర్పడుతుందని అన్నారు.

ఇప్పుడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ పర్యవేక్షణలోఉన్న ఉద్యోగాలలో 80 శాతాన్ని ఆ కమిషనర్ల అధీనంలో ఉంచితే వారు స్థానికులను నియమించుకుంటారని ఆయన అన్నారు.

ఇక విద్యా సౌకర్యాల గురించి చెబుతూ హైదరాబాదులో కేంద్ర యూనివర్సిటీ నొకదానిని ప్రధాన మంత్రి ఏర్పాటు చేయాలని దానిలో ఆంధ్ర తెలంగాణా ఉభయ ప్రాంతాల వారికి ప్రతిభను బట్టి ప్రవేశం ఇవ్వాలని సూచించారు ఇది కాక తెలంగాణా ప్రాంత అవసరాలు తీర్చడానికి వరంగల్‌లో మరో కొత్త యూనివర్సిటిని ఏర్పాటు చేయాలని అన్నారు

శ్రీ రాజమల్లు వెంట కౌన్సిల్ సభ్యుడు శ్రీ తోట పాండుజనయ్య కూడా ఉన్నారు వారు ఆర్థిక మంత్రి శ్రీ వై బి చవాన్‌ను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె రఘురామయ్యను కలుసుకుని తమ ప్రతిపాదనను వివరించారు

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని కూడా వారు కలుసుకున్నారు

రాష్ట్రంలో అనిశ్చిత పరిస్థితిని తొలగించడానికి కేంద్రం దొరవ తీసుకుని వ్యవహరించాలని ఆయన సూచించారు

శ్రీ రాజమల్లు ఇతర కేంద్ర నాయకులతోపాటు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీశంకర్ దయాళ్ శర్మను కూడా కలుసుకుంటారు

టాంకులు, సైనిక విమానాల తయారీకి పాకిస్తాన్ యోచన

రావల్పిండి జూన్ 6 (ఎ పి)

టాంకులు, సైనిక విమానాల తయారీ కోసమై ఒక ఫ్యాక్టరీని నెలకొల్పాలని పక్షత్వం ఆలోచిస్తున్నట్లు పాకిస్తాన్ రక్షణశాఖ మంత్రి అజీజ్ అహమ్మద్ నేడు జాతీయ అసెంబ్లీలో ప్రకటించారు

అయితే పౌర విమానాలు రైల్వే ఇంజన్లను తయారు చేసే కర్మాగారం ఏర్పాటు చేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేదని ఆయన ఒక సభ్యుని లిఖిత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో స్పష్టం చేసారు

12 నుండి యూనివర్సిటీ కాలేజీలు పునఃప్రారంభం

హైదరాబాద్ జూన్ 6 (యు.ఎన్ ఐ)

ఉస్మానియా యూనివర్సిటి కాలాశాలలను, అనుబంధ కళాశాలలను వేసవి సెలవుల అనంతరం జూన్ 12 వ తేదిన తిరిగి తెరుస్తారని నేడు జారీ చేసిన యూనివర్సిటి పత్రికా ప్రకటనలో తెలియచేసారు

సక్సులైట్ అరెస్టు

పిర్యాలగూడెం, జూన్ 6 (ఎఎన్ఎన్)

వరంగల్ ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థి అయిన యాదగిరి అనే మారుపేరుగల ఐ, మల్లిఖార్జున శర్మ అనే నక్సలైట్‌ను పోలీసు హుజూరాబాద్ తాలూకాలో పట్టుకున్నారు సూకల వీరారెడ్డి హత్యతో సంబంధం ఉన్నదని ఆయన ఒప్పుకున్నాడు జనగామ దోపిడీతోకూడా ఆయనకు సంబంధం ఉన్నదని అనుమానిస్తున్నారు.

నిరుద్యోగనిర్మూలనలో లఘుపరిశ్రమల పాత్ర

టూల్ డిజైన్ సంస్థ భవనాన్ని ప్రారంభిస్తూ గవర్నర్ సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 6

నిరుద్యోగ నిర్మూలనలో లఘు పరిశ్రమల ప్రాముఖ్యాన్ని గవర్నర్ శ్రీ బండూభాయి దేశాయ్ నేడు నొక్కి చెప్పారు

బాలానగర్ పారిశ్రామిక క్షేత్రంలో టూల్ డిజైన్‌కు సంబంధించిన సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ భవనాన్ని ప్రారంభిస్తూ యన ఈ విషయం చెప్పారు ఈ సంస్థ లఘుపరిశ్రమలకు పరికరాల డిజైనింగ్‌లో అభివృద్ధిలో తోడ్పడుతుంది

లఘుపరిశ్రమలో నాణ్యతను కాపాడటం చాలా ముఖ్యమని గవర్నర్ అన్నారు

ఈ భవనాలను 17 లక్షం ఖర్చులో రెండు ఎకరాల స్థలంలో నిర్మించారు ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వ విరాళంగా ఇచ్చింది అంతర్జాతీయ కార్మికసంస్థ ఐక్య రాజ్యసమితి అభివృద్ధి వ్యవహారాల ప్రాజెక్టు 60లక్షలు పెట్టుబడిపెట్టే యంత్రాగారాన్ని ఉచితంగా ఇచ్చినది సిపుణులను సంవరా చేసినది

రాష్ట్ర లఘుపరిశ్రమల కమిషన ఈ సంస్థ పాలకవర్గం అధ్యక్షులు అయిన శ్రీ కె యల్ నరసింహ స్వాగతోపన్యాసం చేస్తూ కలకత్తా లుథియానాలతో మరో రెండు ఇటువంటి సంస్థలను ఏర్పాటు చేస్తారని అన్నారు

ఇన్‌స్టిట్యూట్ ప్రధాన డైరెక్టర్ శ్రీ పి నరసయ్య ధన్యవాదాలర్పించారు.

ఉపాధి సమస్యపార్జనకు వీలుగా యూనివర్సిటీ విద్యా విధానం మార్పు

కేంద్ర మంత్రిత్వశాఖ పథకం

న్యూఢిల్లీ జూన్ 6 (యు ఎన్ ఐ)

కేంద్ర విద్యామంత్రిత్వశాఖ లోగడ విద్యార్థుల లక్ష్యాలను సవ స్తూ అయిదవ పంచవర్ష ప్రణాళిక విద్యాభివృద్ధి కార్యక్రమాన్ని తిరిగి రూపొందించింది

ఇదివరకు సిద్ధంచేసిన కార్యక్రమం ప్రకారం ఆరును డి పదకొండుసంవత్సరాల బాలబాలికలందరికి 1975-76 సంవత్సరం వరకు, 11 నుండి 14 సంవత్సరాల బాలబాలికలందరికి 1980 81 సంవత్సరం వరకు నిర్బంధ ప్రాథమిక విద్య బోధించాలని సంకల్పించారు ఇప్పుడది ఆచరణ సాధ్యంకాని భావించి 6 నుండి 11 సంవత్సరాల పిల్లలకు ప్రణాళికాంతం నాటికి అనగా 1978-79 సంవత్సరం ఆఖరువరకు నిర్బంధ ప్రాథమిక విద్యాబోధనకార్యక్రమ అమలును పూర్తిచేయ సంకల్పించారు 11 నుండి 14 సంవత్సరాల పిల్లలకు అయిదవ పంచవర్ష కాలం పూర్తి అయ్యేలోపల 75 శాతం దాకా నిర్బంధ ప్రాథమిక విద్యాబోధన కార్యక్రమాన్ని పూర్తి పరిపేస్తారు

విద్యావంతులయిన యువకులకు ఉపాధి సమస్యార్జనకు వీలుగా యూనివర్సిటిస్థాయి విద్యాబోధనను క్రమబద్ధం చేయడం కత్తగా రూపొందించిన విద్యావిధానంలోని ప్రత్యేకత

అన్ని స్థాయిలలోను విద్యాబోధన ప్రమాణాలను అభివృద్ధిపరచడానికి అయిదవ ప్రణాళిక కాలంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు అందుకుగాను 210 కోట్ల పత్యేకించాలని విద్యా వ్యవహారాల కేంద్ర సలహా సంఘం విద్యా మంత్రిత్వశాఖకు సమర్పించిన నివేదికలో సూచించినది

మారిన విద్యా విధానాని, జారీయాభివృద్ధిమండలి ఆమోదించిన విద్యా సాంస్కృతిక అభివృద్ధి సమితం మొత్తం 2200 కోట్ల కేటాయింపు చేయాలని సూచించగా విద్యా వ్యవహారాల కేంద్ర సలహా సంఘం సూచించిన 1200 కోట్లకంటే ఈమొత్తం చాలా తక్కువే అయినా మానవ వనరుల సరయిన విధాన ఉంటే తక్కువ పెట్టుబడితోకూడా మంచి ఫలితాలు రాబట్టవచ్చునని కేంద్ర విద్యామంత్రిత్వశాఖ అభిప్రాయపడుతున్నది

పాఠశాల పూర్వ విద్యా వికాస కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యమివ్వడం మారిన విద్యా విధానంలోని విశిష్టత, సెకండరీ పాఠశాలలను సముచితమైన స్థలాలలో అప్‌గ్రేడ్‌గా కమతాలు చేయడం, హయ్యర్ సెకండరీ స్థాయిలో వృత్తి వర విద్యా విద్యాబోధన తప్పక సమకూర్చడం, మారుమూల ప్రాంతాలకు అధిక సంఖ్యలో పరిపక్వవాదం మొదలయినవి కార్యక్రమంలోని కొన్ని ప్రధానాంశాలు

గోల్వాల్కర్ భౌతిక కార్యానికి అంత్యక్రియలు

నాగపూర్ జూన్ 6 (పిటిఐ)

శ్రీ ఎం ఎస్ గోల్వాల్కర్ భౌతిక కాయానికి నేడిక్కడ 80 వేల మంది సమక్షంలో దహన సంస్కారం జరిగినది. వాసుదేవరావు గోల్వాల్కర్ చితికి నివృత్తి చేసారు చితికి విష్ణుపిసుతగా ఆర్ యస్ యస్ వలంటీర్లు గౌరవవందనం చేశారు

ఆ తర్వాత ఆర్ యస్ యస్ పతాకాన్ని ఎగురవేసి పార్థగానీత పాఠాలు ప్రార్థనా గీతం అనంతరం పతాకాని దించేశారు

దానితో ఈఅంత్యక్రియలు ముగిశాయి వివిధ రాష్ట్రాలనుండి ఆర్ యస్ యస్ జాతీయ సంఘ చాలకులు జనసంఘం నాయకులు అటల్ బిహారీ వాజపేయి లాల్ కృష్ణ అడ్వాణ్ని సురేంద్ర సింగ్ రంజారీ నానాజీ దేశ్‌ముఖ్ అవాజ్‌ఘడి వాజ రెవారు

శ్రీ గోల్వాల్కర్ ఇదివరకే తమ శారీరక కర్మ జరిపవలసిందిగనుక ఇప్పుడు దహన కర్మలేవీ ఉండవు

శ్రీ గోల్వాల్కర్ తమ అనుయాయులకు విడ్కోలు చెబుతూ వ్రాసిన అంతిమ లేఖలో తాను ఎవరినైనా నొప్పి చిన్నబుచ్చి క్షమించవలసినదిగా కోరారు 33 ఏళ్ళపాటు సర్‌సంఘచాలక్‌గాఉన్న ఎనలేని సేవనందించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సర్

మిగతా 2 వ పేజీలో

College of Technology & Engineering

110 పరోటినీదేవిరోడ్, ప్యారడైజ్ X రోడ్స్ సికిందరాబాద్

దిగువ కోర్సులలో బాలురు/బాలికలకు స్వయంగా పోస్టుద్వారా ప్రవేశము 20-6-73 వరకు తరచివుంచబడును

1. A.M.I.E. స్టూడెంట్ షిప్, సెక్షన్ "ఎ" అండ్ "బి" మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్, ఎలక్ట్రానిక్స్, కెమికల్ అండ్ మైనింగ్
2. A.M.I.T.E, (టెలికమ్యూనికేషన్స్) స్టూడెంట్‌షిప్ సెక్షన్ "ఎ" అండ్ "బి"
3. A.M.A.E.S.I. పరీక్షలకు పార్టు I, II & III
4. A.M.I.I. chem E, (కెమికల్ స్టూడెంట్‌షిప్ పార్టు I & II.
5. I.E.R.E. (UK) ఎలక్ట్రానిక్స్ మరియు రేడియో ఇంజినీరింగ్. పై కోర్సులన్నియు బి ఇక సమానముగా ప్రభుత్వముచే గుర్తింపబడినవి.
6. A.M.I.A.E, (ఆటోమొబైల్) స్టూడెంట్‌షిప్ సెక్షన్ "ఎ" అండ్ "బి"
7. A.M.S.E (UK) మెకానికల్ అండ్ సివిల్
8. L.M.E., L.E,E, & L.C.E. ఎంట్రన్స్ అండ్ సెకండ్ అర్హతలు: మెట్రిక్ పి యు సి బి ఎస్ సి అండ్ ఇంజనీరింగ్ డిప్లొమా ఈ కింది బాలికి నాన్‌మెట్రిక్‌ల అర్హతలు

(ఎ A.M.I.M.I. మోటారు ఇండస్ట్రీ) (బి) రేడియో ఆపిసర్స్ కోర్సు (సి) రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ (డి) డ్రాఫ్టు మెన్‌షిప్ (మెకానికల్ అండ్ సివిల్)

ముఖ్యం: ఉదయం/సాయంత్రం కాసులు లెక్చరీ, ప్రాక్టికల్ డియినింగ్ హాస్టలు సదుపాయి, S.C.s. & బాలికలకు ఫీజులో కన్సెషన్ ఎడ్మిషన్ పొందుటకు పాస్పెక్టస్ నగదుగా రు: 2/- మనీ ఆర్డరు ద్వారా రు 2-50

ఆఫీసు టైమింగులు ఉ 9గం నుంచి మ 1గం వరకు మరియు సా. 4గం నుంచి రాత్రి 8గం వరకు

Principal,
B. N. REDDY, B.F M.I.E.,
Retd. Chief Engineer (PWD).

పంచాంగం

గురువారం జూన్ 7

స్వస్తిశ్రీ చాంద్రమాన ప్రమాదిత్యాబ్ద సంవత్సర జ్యేష్ఠ శుక్ల సప్తమి మధ్యాహ్నం గం. 2-59 నిం॥ల వరకు తదుపరి అష్టమి మరు ఉదయం గం 8-25 నిం॥ల వరకు తర్వాత పుష్య. వర్జ్యం మధ్యాహ్నం గం. 4-27 నిం॥ల నుండి గం 6-03 నిం॥ల వరకు

ఉదయము విదేశాంగ సంబంధ విషయములు, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్థిరాస్తులేవన్‌కూ, వ్యాపార సంబంధ విషయములకూ, గృహప్రవేశ యందు మార్పులకూ శుభము

మధ్యాహ్న సాయంసమయములు ఏ కార్య ప్రయత్నములకూ శుభముకాదు వ్యాపారపు ఒప్పందములు, గృహములు భూములు కొనుగోలుచేయుట, ప్రయాణములు, ఉద్యోగ ప్రయత్నములకూ, స్థిరాస్తులేవన్ బహిరంగ సభలు శుభ ఫలితముల నీయ కాలవు.

వ్యాపారరంగం: వెండి బంగారములు స్టాకులు, షేర్లయందు లాభముగా నుండును కూరలు, నూనె గింజలు, ధరహెచ్చును ప్రతి, జనపనార ధర తగ్గును

ఆంధ్రభూమి

గురువారం 7, జూన్ 1973

ఇండియా-ఆస్ట్రేలియా ఇతోధిక స్నేహం

అధికార హోదాలో మనదేశ సందర్శనకువచ్చి ఢిల్లీలో నాలుగు రోజులు గడిపిన ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ విట్లామ్, మన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీగారితోను ఇతర కేంద్ర మంత్రులతోను అనేకానేక విషయాలమీద సంప్రదింపులు జరిపి అభిప్రాయాలు కలవోసుకున్నారు. పర్యటన ముగిసిన అనంతరం ఢిల్లీనుండి వెలువడిన ఉమ్మడి ప్రకటనలో అంతర్జాతీయ రంగం సమీక్ష. భారత-ఆస్ట్రేలియా దేశాలమధ్య ఇతోధిక స్నేహ ఆవశ్యకత ఇత్యాది అంశాలను పొందుపరిచారు. చిరకాలం తర్వాత ఒక విదేశ ప్రభుత్వాధినేత మన దేశంతో ఇనుమిక్కిలి చెలిమిని కాంక్షిస్తున్నట్టు గట్టిగా ప్రకటించడం నిజంగా మనకొక కొత్త అనుభవం. ఏదో లాంఛన ప్రాయమైన పర్యటన కోసం ఆయన రాలేదు. ఉభయదేశాలమధ్య సంబంధాలలో కొత్తఅధ్యాయాన్ని తెరిచి వీలయినంతవరకు మరింత చేరువగా వ్యవహరించడాన్ని ఆయన విందార కాంక్షిస్తున్నారు. అది కేవలం ఆదర్శ అభినివేశం కావచ్చును ఆస్ట్రేలియా వైదేశిక విధానానికి ఇండియా చెలిమి కొత్తఅవసరం కావచ్చును. అంత మాత్రాన ఆయన ప్రతిపాదనల విలువ తగ్గదు అంతర్జాతీయ రాజకీయ రంగంలో ఉభయ తారకమైన ప్రయోజనాలులేని అనుబంధాలుండవు. శ్రీ విట్లామ్ అరుమాసాల క్రితం తన దేశంలో పదవిలోకి వచ్చి ప్రభుత్వాధ్వర్యాన్ని చేపటారు. ఆయన ప్రగతివాది. అక్కడి లేబర్‌పార్టీ నాయకుడు. ఇంతవరకు ఆస్ట్రేలియా తన సంబంధ బాంధవ్యాలన్నిటిని పాశ్చాత్య దేశాలకు, శ్వేతజాతులకు పరిమితం చేసుకొని గిరిగీసుకుని కూర్చునేది భౌగోళికంగా ఆస్ట్రేలియా ప్రాచ్య ఖండంలోని రాజ్యంకాని పశ్చిమదేశంకాదు. అయినప్పటికి అక్కడ ప్రజలు శ్వేతజాతులవారే కనుక ఆసియా దేశాలను చిన్నచూపు చూస్తూ వచ్చారు. పరిస్థితులవల్ల ఇటీవల కొంత కాలం నుండి వాళ్ల దృక్పథంలో మార్పు పొడచూపింది. ఇరుగుపొరుగు ఆసియా రాజ్యాలను స్థూలంగా, దక్షిణాసియాను విస్మరించడం ఆస్ట్రేలియా దీర్ఘకాలిక ప్రయోజనాలకు నష్టదాయకమని వాళ్లు గ్రహించారు

కొత్త భావవీచికలకు, నూతన ప్రభావాలకు గురియైన సమయంలో ప్రగతివాది, లేబర్‌పార్టీ నాయకుడు అయిన శ్రీ విట్లామ్ అధికారంలోకి రావడం సహజం. వచ్చిననాటినుండి జాతీయ, వైదేశిక విధానాలను కొత్తమలుపు తిప్పడానికి ఆయన తీవ్ర కృషిచేస్తున్నారు. అందులో ఒక భాగంగానే ఆయన భారతదేశంవచ్చి ఇతోధిక సంబంధాలకోసం సంప్రదింపులు జరిపారు. దేశంలో మన ఇబ్బందులు, బాధలు ఎలా ఉన్నప్పటికీ 1971 యుద్ధం అనంతరం ఆసియాలో మన దేశానికి కొత్త ప్రాముఖ్యంవచ్చి ప్రతిష్ఠ బ్రహ్మాండంగా పెరిగింది. జనాభారీత్యా, దేశ వైశాల్యంరీత్యా ఆసియాలో భారతదేశం అలక్ష్యం చేయడానికి వీలు లేని అగ్రరాజ్యమని అందరూ గ్రహిస్తున్నారు. అలాంటి దేశంతో సహకారం పెంపొందించుకొని ఆసియాలో సాధించవలసినవి ఉన్నాయని శ్రీ విట్లామ్ అర్థం చేసుకున్నారు. ఉదాహరణకు హిందూమహాసముద్రం అధిపత్య సమస్య ఉభయదేశాలను కలవరపరుస్తున్నది. ఎందువల్లనంటే రెండు దేశాలు భౌగోళికంగా హిందూమహాసముద్రాన్ని ఒరుసుకొని ఉన్నాయి. ఆగ్నేయాసియా దేశాలన్నీ ఇండియా-ఆస్ట్రేలియాదేశ తీరాల మధ్య తోరణంవలె పరుచుకున్నాయి. అంచేత హిందూమహాసముద్రాన్ని శాంతిమండలంగా ఉంచవలసిన అగత్యం ఉభయ దేశాలకు సమానంగాఉన్నది. హిందూమహాసముద్రంమీద అగ్రరాజ్యాలు పెత్తనం వహించకుండా జాగ్రత్తపడాలి. అగ్రరాజ్యాలపై ఆధారపడకుండా ఆసియా ప్రాంతీయ భద్రతను ఆర్థిక ప్రయోజనాలను పరిరక్షించుకోవడానికి ఆసియా ప్రాంతీయ సమాఖ్య ఏర్పరుచుకోవాలని శ్రీ విట్లామ్ సూచించారు. సరిగ్గా ఇవే భావాలను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీగారు కొన్ని సంవత్సరాల నుండి వెలువరిస్తున్నారు. హిందూమహాసముద్రాన్ని అగ్రరాజ్యాల ఆధిపత్యానికి పెనగులాటచోటుగా మార్చకుండా శాంతిమండలంగా అగ్రరాజ్యాల వారు గుర్తించాలని శ్రీమతి గాంధీ పదేపదే హెచ్చరించారు. ఇపుడు ఆస్ట్రేలియా ప్రధాని మనతోకలిసి ఆ ధ్యేయంకోసం కృషిచేస్తే అగ్రరాజ్యాలమీద ఎక్కువ ఒత్తిడి తీసుకురావచ్చును. ఈ విషయంలో ఆస్ట్రేలియా సహాయం మనకెంతో అవసరం. తానుకూడా ఆసియా దేశాల కుటుంబానికి చెందినట్లు ఇండియాగుర్తిస్తే ఆసియా రాజ్యాలు ఎక్కువ సుముఖత్వాన్ని చూపుతాయని శ్రీ విట్లామ్ ఆశిస్తున్నారు. ఈ విధంగా పరస్పర స్నేహాభివృద్ధి లాభాలను రెండుదేశాలు తెలుసుకుంటున్నాయి. అంటే స్నేహాభివృద్ధికి దోహదంచేసే అనుబంధాలను ఎక్కువ చేసుకోవడం అవసరం. అందుకే ఆర్థిక, రాజకీయ, వాణిజ్య రంగాలలో సహకార మార్గాలను అన్వేషించాలని శ్రీ విట్లామ్ అన్నారు. వాణిజ్య రంగంలో ఎగుమతి దిగుమతులను పెంచుకోవడంద్వారా పరస్పర లాభదాయకమైన విధానాన్ని అనుసరించవచ్చును. ఐక్యరాజ్యసమితిలోనూ ముఖ్యంగా భద్రతామండలిలోనూ పరస్పర సహకారంతో వ్యవహరించాలని నిన్నటి అధికార ప్రకటనలో ఉభయ ప్రధానమంత్రులు ప్రకటించారు.

ఆస్ట్రేలియాతో ప్రస్తుతంమనకున్న ఎగుమతి, దిగుమతుల లావాదేవీలు నామ మాత్రమైనవి. నిజానికి మనదేశంనుండి ఆస్ట్రేలియాకు అవశ్యం కావలసిన వసువులేవీలేవు. ఆస్ట్రేలియా పారిశ్రామికంగా, సాంకేతికంగా వైజ్ఞానికంగా పాశ్చాత్యరాజ్యాలతో సమానంగా ఎంతో అభివృద్ధి చెందినదేశం. సహజ సంపదలు అపారంగా ఉన్నాయి. మనల్ని పోత్సహించడం కోసం ఏవో కొన్నిసరుకుల్ని ప్రోత్సహించడం కోసం ఏవోకొన్ని సరకుల్ని దిగుమతి చేసుకోవాలికాని నిజంగా అవసరాలుండికాదు. మనకు మాత్రం ఆస్ట్రేలియా నుండి బాలాకాలంగా గోధుమల నుండి యంత్ర పరికరాలవరకు ఎన్నోకావాలి. ఆసియాలో సముచిత స్థానం సంపాదించుకోవాలని, సంబంధాలు పెంచుకోవాలని రాజకీయ అవసరాలకోసం ఆస్ట్రేలియా ప్రయత్నిస్తుంది కనుక ఆర్థికంగా మనకు తోడ్పడడానికి శ్రీ విట్లామ్ సుముఖంగా ఉన్నారు. ఏది ఏమైనప్పటికి మనదేశానికిది కొత్త అవకాశం దొరికిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాజ్యతంత్ర దక్షతతో వ్యవహరిస్తే ఆసియాలో మనప్రాబల్యాన్ని క్రమంగా విస్తరింపజేసుకోగలం. శ్రీ విట్లామ్ పర్యటన ఫలప్రదంగా ముగిసింది.

గోల్వాల్కర్ మృతికి సంతాపం

(1వ పేజీ తరువాయి)

సంఘాలకు గురువులేవలె గోల్వాల్కర్ స్థానంలో మధుకర్ దత్తాత్రేయ దేవరాస్ నియుక్తులైనారు కొద్దిరోజుల క్రితం గోల్వాల్కర్ తమ ఉత్తరాధికారిని నియమించారు నేడు సంఘ కేంద్ర కార్యాలయంనుండి గోల్వాల్కర్ లౌకికకాయాన్ని ఊరేగింపుగా తీసుకువెళ్ళేముందు ఈ విషయాన్ని ప్రకటించారు

ఆర్. ఎస్. ఎస్ నాయకుడు గోల్వాల్కర్ మరణవార్త మనకు చాలాసంతాపాన్ని కలిగించినదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు తెలిపారు

గోల్వాల్కర్‌కు జాతీయ జీవనంలో ఉన్నతస్థానం ఉన్నదని ఆయన సర్వసంతమైన వక్తిత్వం ప్రగాఢమైన విశ్వాసాలు పరస్పరవిరోధమైన విశ్వాసాలు పరస్పరవిరోధమైన అభిప్రాయాలు మనలో పలువురు ఆయనపట్ల అంతటి ఏకీభవించలేకున్నా ఆయన గొప్పవారని శ్రీమతి ఇందిరాగాంధీ సంతాప సందేశంలో తెలిపారు

గోల్వాల్కర్ తమ్ములకు అనుయాయులకు కూడా మన సంతాపం తెలియజేస్తున్నాను అని ప్రధాని సానుభూతిని అందజేశారు

రాష్ట్రపతి జోహార్లు

శ్రీ గోల్వాల్కర్ ఏ విధమైన రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి విచారం వ్యక్తం చేశారు

"కార్యదక్షుడు మన దేశానికి ఎంతో ఉపయోగపడినవారు" అని శ్రీ గోల్వాల్కర్‌కు రాష్ట్రపతి జోహారుర్పించారు ఆయన దృఢవైఖరికి అనుగుణంగా దేశసేవకు నిరంతరం కృషి చేసారని కూడా అన్నారు

రక్షణమంత్రి సంతాపం

రక్షణమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ఒక సంతాప సందేశం ఇస్తూ ఆయన సిద్ధాంతాలలో ఏకీభవించకపోయినప్పటికి ఎప్పటికి ఆయన గుణగణాలను ప్రస్తుతించకుండా ఉండలేదని అన్నారు

క్రమశిక్షణగల నాయకుడు

కొంకాయి:-

గోల్వాల్కర్ అనుపమమైన క్రమశిక్షణగల నాయకుడని అఖిలభారతీయ దేశభక్త కాంగ్రెస్ నాయకుడు ఎస్. కె. పాటిల్ నేడు శ్రద్ధాంజలి చెప్పారు.

స్వతంత్ర భారతదేశం పటిష్ఠంగా ఉండాలని గోల్వాల్కర్ కాంక్షించారని అలక్ష్యాన్ని సాధించడానికి అవిశ్రాంతంగా కృషి చేశారని గోల్వాల్కర్ భావాలతో ఇతరులు ఏకీభవించకున్నా భారత సాంఘిక జీవనంలో గొప్ప నాయకుడని శ్రీ పాటిల్ పేర్కొన్నారు

ఉన్నత గుణాలు కల వ్యక్తి

రాజమండ్రి:-

గోల్వాల్కర్‌లో రామదాస్ శివాజీల ఉన్నత గుణాల మూర్తీభవించి ఉన్నాయని నిష్కళంకమైన దేశభక్తికి ఆయన ప్రతీక అని ఆయన మరణం దేశానికి తీరనిలోటని అఖిలభారత జననాయకుడు కార్యదర్శి గోపాలరావు ఠాకూర్ తెలిపారు

సిమెంట్ పరిశ్రమను క్రమబద్ధం చేయడానికి రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్ జూన్ 6 (యు ఎన్ ఐ)

రాష్ట్రంలో సిమెంటు అమ్మకాన్ని క్రమబద్ధం చేయడానికై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సిమెంటు వ్యాపారుల వద్ద కలిగిన నిల్వలను సమోదు చేసుకొని పర్మిట్ పద్ధతిని పవేశపెట్టనున్నట్లు తెలిసింది

1973 సంవత్సరపు సిమెంట్ లైసెన్సింగ్ రగ్యులేషన్ ఉత్తర్వును జారీచేసిన అనంతరం ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని అనుసరించి సిమెంట్ అత్యవసర సరుకుల చట్టం పరిధిలోకి రాగలదు సిమెంట్ కర్మాగారాల ధర సంచి ఒక్కంటికి 11 రూపాయల 88 పైసలుకాగా ఇపుడది ఓపెన్ మార్కెట్‌లో ఇరువది రూపాయల నుండి ఇరువది రెండు రూపాయల వరకు అమ్ముడుపోతున్నది

సేల్ సిమెంట్ కంట్రోలర్ పరిశ్రమల శాఖ అడిషనల్ డైరెక్టర్ జి కుమార్ స్వామిరెడ్డి పత్రికా ప్రకటనద్వారా సిమెంట్ అమ్మకాన్ని క్రమబద్ధం చేసే ప్రభుత్వ నిర్ణయాన్ని గురించి వివరించారు జిల్లాలలోని సిమెంట్ వ్యాపారుల వద్ద కలిగిన సిమెంట్ నిల్వలను జిల్లా కలెక్టరు మోదు చేసుకుంటారు పనుపు సిమెంట్ సోరులను లైసెన్సుదారుగా మార్చి జిల్లా కలెక్టర్లు జారీచేసిన పర్మిట్ ప్రకారం సిమెంటును విక్రయింపచేస్తారు

హైదరాబాద్-సికింద్రాబాద్ జంటనగరాలకు సంబంధించినంత వరకు సిమెంట్ కంట్రోలర్ లైసెన్సింగ్ అధికారిగా వ్యవహరించుతారు గవర్నమెంట్ రేట్ కాంట్రాక్టు పార్టీలు పెద్దమొత్తంలో సిమెంట్ వినియోగించుకొనే వారివిషయమై పనుల పురోగతివిధానంలో మార్పు ఉండదు.

రాష్ట్రంలోని సిమెంట్ కంపెనీలనుండి వారి సోరుసులు దీర్ఘ పేర్లను అ సిమెంట్ కంపెనీల ఉత్పత్తి వివరాలను ప్రభుత్వం తెలుసుకొంటుంది 1973 సంవత్సరానికి మన రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం 9 లక్షల 27 టన్నుల సిమెంట్‌ను పత్యేకించినది. ఇందులో లక్ష టన్నులు రాష్ట్రంలోని ఆరు ఫ్యాక్టరీలనుండి లభించుతుంది.

మధ్యధరా సముద్రంలో నాటో నౌకాబలాల విన్యాసాలు

రోమ్, జూన్ 6 (యు ఎన్. ఐ)

నాటోకూటమికి చెందిన అమెరికా, బ్రిటన్, గ్రీస్, టర్కీ, ఇటలీ మధ్యధరా సముద్రంలో జరుపుతున్న అణ్వస్త్రాత్మక విన్యాసాలలో 60 యుద్ధ నౌకలు, 200 విమానాలు పాల్గొంటున్నాయి

బాలీ సమీప దీవుల్లో వరదల పల్లె 1500 మంది మృతి

జకార్తా జూన్ 6 ఎ పి)

బాలీ తూర్పు దిశగా ఉన్న సుందా దీవులలో తుపానులు, కుంభవృష్టి వరదలవల్ల 1500 మంది జాలరులు మరణించినట్లు ఇండోనీషియా సమాచారశాఖ తూర్పు ప్రకటించింది

అక్కడి నివాస గృహాలు ప్రభుత్వ భవనాలు ఎస్టేటులు అనేకటల ధ్వంసమైనవి 72 లక్షల డాలర్ల మేరకు ఆస్తి ధ్వంసమైనదని ఆ దీవులను సందర్శించిన అధికారులు అంచనా వేశారు.

భారతీయ సంస్కృతి పునరుజ్జీవనకు కృషి

ఖండూభాయ్ దేశాయ్ ఉద్ఘాటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 6

భారతీయ సంస్కృతి పునరుజ్జీవనకు కృషిచేయవలసిన అవశ్యకతను గవర్నర్ ఖండూభాయ్ దేశాయ్ నొక్కిచెప్పారు.

ఆయన మొన్న సాయంత్రం నిజామ్ కళాశాల ఆవరణలో జాతీయ కళాసమితి పొంగలోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ మన దేశం గర్వంగా చెప్పుకోదగినంత కళా సంపత్తిని కలిగి వుందని దీనిని అభివృద్ధి పరచవలసిన అవసరం ఎంతైనా వుందని అన్నారు

ఈ కళా సమితిని మహిళా కాంగ్రెస్ నిర్వహిస్తుండడాన్ని పేర్కొంటూ మహిళల సమస్యలు పరిష్కారానికి ఈ సంస్థ కృషి సల్పాలని అన్నారు. ఈ కళా సమితికి బ్రిగేడియర్ ఎమ్ కె. బలరాంప్రసాద్ పాంగలోత్సవంచేశారు

లలిత కళలను అభివృద్ధి పరచడానికి పాఠ్యక్రమాలు పథకాలు ఇన్‌స్టిట్యూషన్లను స్థాపించాలని ఆయన చెప్పారు

ఈ సందర్భంలో తెలుగు రచనలనుండి సంగీత దర్శకుడు శ్రీ కోదండ పాణిని సన్మానించారు తరవాత పిసి నేవేద్యగాయకులు శ్రీ యస్ పి. బాలసుబ్రహ్మణ్యం శ్రీపతి వసంత పాటలను పాడారు

ఈ సభలో సమితి అధ్యక్షులు శ్రీమతి అమ్మన్న స్వాగతం చెప్పగా, కార్యదర్శి శ్రీమతి లలితాదేవి వందన సమర్పణ చేశారు.

5600 గుడ్లతో ఒకే ఆమ్లెట్

న్యూఢిల్లీ జూన్ 6 (యు ఎన్ ఐ)

బిటన్‌లో సుపసిద్ధులైన వంటవారిలో ఒకరయిన లూసియాన్ని ఏడువేల పుట్టుగుల వెళ్ళంతో ఒక అడుగు పొడుగు వెడల్పు పెనంపై దాదాపు వెల అరవందల గుడ్లుపోసి ఒక పెద్దఆమ్లెట్ చేసి కొత్తరికార్డు నెలకొల్పారు

దీనికోసం 112 పౌన్లకోడి వంద పౌనలబ్రిస్కాయలు ముప్పై డజనుసాలాడ్ వెన్న ఫైబిటిన్ తొమ్మిది పౌన్లు ఉప్పు రెండు పౌన్లు మిరియాలపొడి, 60పింట్ల నూనెపోసి తయారు చేసిన ఈ ఆమ్లెట్ పై కిద్దన మొత్తం వ్యయం 50వేల పౌన్లస్టెరింగ్

దేశంలోని సుపసిద్ధులైన వంటవారిలో అగ్రగణ్యుడైన టోనీ హోవాసి ప్రారంభోత్సవం చేసిన తరువాత ఈ కృతిని పరిమిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన ఇక్కడ ప్రకటించారు. ఆయన అమ్లెట్ మంచిరుచిగా వండవేయబడినట్టు అందరికీ పంచిపెట్టి ఒక రిపోర్టు పత్రం చేశాడు.

10వ తేదీ నుండి నూలు కోసం నేత కార్మికుల నిరాహారదీక్ష

వరంగల్, జూన్ 6

సంఘాలలో సభ్యత్వంలేకుండా స్వతంత్రంగా వృత్తి కొనసాగిస్తున్న నేత కార్మికులకు సరఫరాచేసినామని లోగడ బట్టలు తేసిన మార్కెటింగ్ టోలు విడుదల చేయడానికి నూలు పదవలేదని లోగా ఎర్పాటు చేయకపోతే ఆందోళన పారంభిస్తామని వరంగల్ జిల్లా చేనేత పారిశ్రామిక సహకార సంఘాలు కలెక్టరుకు హెచ్చరిక చేసింది

పారిశ్రామికులు పదవ తేదీన తొలుత ఆకలియాత్ర జరుపుతారనీ ఆదే తేదీనుండి వందలమంది నిరాహారదీక్ష పారంభిస్తారనీ అప్పుడు కూడా కొర్కెలు నెరవేరకపోతే అందరూ పస్తు తిరిగి ఆందోళనా పద్ధతులను చేపట్టడం జరుగుతుందని జిల్లా చేనేత పారిశ్రామిక సహకార సంఘాధ్యక్షుడు శ్రీ గుడిమళ్ళ రాజలింగం ఒక ప్రకటనలో తెలియజేశారు

వరంగల్ చేనేత సహకారసంఘం రద్దయిన తరువాత ఈ సంఘంలో సభ్యులయిన దాదాపు 19వందల మంది నేతకార్మికులు స్వతంత్రంగా వృత్తి చేసుకుంటున్నారనీ మార్చిలో కంట్రోలు ఇతర్వు వచ్చిన తరువాత ఈ నేతకార్మికులకు నూలు సరఫరాకు ఎట్టి ఏర్పాట్లు చేయకపోవడంతో ఈ కార్మికులు నూలులేక ఉపాధి కోల్పోతున్నారనీ శ్రీ రాజలింగం ఈ ప్రకటనలో అన్నారు

ఈ పరిస్థితులను జిల్లాకలెక్టర్ దృష్టికి తీసుకొనగా మార్చిదాకా అడ్వాన్స్ కోటా ఈ కార్మికులకు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తామని ఆయన లాగాగ హామీ ఇచ్చారనీ ఈ వాగ్దానం ఇంతవరకు అమలు జరుగలేదనీ ఈ ప్రకటనలో అన్నారు.

మద్యనిషేధం-పై డి. ఎం. కె వైఖరి

మద్రాసు జూన్ 6 (యు ఎన్ ఐ)

తమిళనాడులో మద్యనిషేధం అమలును సస్పెండ్ చేయడం మూతపడే జరిగినదంటే భవిష్యత్తులో దాని అమలుకు ఆస్కారం ఉన్నదనే దానిఅర్థమని ముఖ్యమంత్రి ఎం కరుణానిధి అన్నారు మద్యనిషేధం అమలుకోసం ఎవ్వరూ ఆందోళన జరపవలసిన అవసరం లేదని ఆయన అన్నారు దేశమంతటా మద్యనిషేధాన్నీ అమలు జరపే పక్షంలో తాము అమలుజరపడానికి సిద్ధమే నని అన్నారు

నూతన పద్ధతులలో విద్యా బోధనకు కమ్యూనిటీ స్కూల్స్

న్యూఢిల్లీ జూన్ 6 (యు ఎన్ ఐ)

ఐదవ పంచవర్ష ప్రణాళికలో విద్యా రంగానికి కేంద్రవిశ్వ విద్యాలయాల సలహా బోర్డు ఆమోదించిన "మోడల్ స్కూల్" పథకాన్ని సవరించబోతున్నారు పేరునుబట్టి చూస్తే ఇవి సమాజంలోని ఉన్నతవర్గాలకే అందుబాటులో ఉంటాయనే భావం ఏర్పడుతున్నదని దీనిని తొలగించ దలచినట్లు పన్నినది కూడా అయినేనని నిన్నటి విలేకరులతో బయట పడినది

తన పథకంలో భాగంగా యీ రికార్డులన్నిటిని జాన్‌మిచల్ పేళ్ళలో పెట్టబడ్డాయని రాస్నెర్ చెప్పారు

నిక్సన్‌కు తెలియదని కోల్సన్ వివరణ

1969 నుండి గత మార్చి వరకు ప్రెసిడెంట్ నిక్సన్ ప్రత్యేక సలహాదారుగా పనిచేసి ఇప్పుడు న్యాయవాది వృత్తి చేసుకుంటున్న చార్లెస్ కోల్సన్ నిన్న ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో సమాధానాలుచెబుతూ "వాటర్‌గేట్ ఉదంతంతో నిక్సన్‌కు ఏ మాత్రం సంబంధం లేదన్నారు ఇటీవలి కాలంవరకు నిక్సన్‌కు అసలీ విషయమే తెలియదని. అసలు విషయం తెలిసిన వెంటనే దోషులెవరో తెలుసుకోవాలని యత్నాలు పారంభించారని కూడా ఆయన చెప్పారు

పాసిక్యూషన్ తప్పించుకోవాలనే ప్రతియత్నంతో ప్రెసిడెంట్ మాజీ సలహాదారు జాన్‌డీన్ నిరాధారంగా విపరీతమైన ఆరోపణలు జేసున్నారని కోల్సన్ అన్నారు.

న్యాయవాది జాన్ డీన్‌తో నిక్సన్ రహస్య చర్చల ఫైళ్ళకై సెనేట్ కమిటీ సమన్లు జారీ

వాషింగ్టన్, జూన్ 6 (రాయిటర్)

వాటర్‌గేట్ వ్యవహారంపై దర్యాప్తు జరుపుతున్న సెనేట్ ఉపసంఘం నేడు ప్రెసిడెంట్ నిక్సన్ అధికారాలను పరోక్షంగా సవాలుచేసినది ప్రెసిడెంట్‌నికి నిక్సన్ వైట్‌హౌస్ మాజీన్యాయవాది జాన్‌డీన్‌కు మధ్య జరిగిన సంభాషణల రికార్డు ప్రతులను రాబట్టడానికై ప్రెసిడెంట్ నిక్సన్‌కు సమనులు జారీచేయనున్నట్లు పకటించారు ఈ సమనులను బహుశా రేపు నిక్సన్‌కు అందచేస్తారని సెనేట్ ఉపసంఘం న్యాయవాది శామ్యూల్‌దాష్ విలేకరులకుచెప్పారు

వాటర్‌గేట్ వ్యవహారంపై సెనేట్ కమిటి విచారణను మూడునెలలపాటు జాయిదాచేసి నిందితులను విచారణకు పెట్టడంలో తమకు తోడ్పడవలసిందిగా వాటర్‌గేట్ ప్రాసిక్యూటర్ అర్చిబాల్డ్‌కాక్స్ చేసిన విజ్ఞప్తిని శ్రవణపుచ్చి సెనేట్ సంఘం విచారణ తిరిగి ప్రారంభించిన అనంతరం యీ విషయాన్ని వెల్లడించారు

సంభాషణలరికార్డులు ప్రతులను కాక్స్‌కు అందచేయడం రాజ్యాంగ విరుద్ధమని వైట్‌హౌస్ డిప్యూటి ప్రెస్‌సెక్రటరీ జరాల్డ్‌వారన్ నిన్న అన్నారు.

వాటర్‌గేట్ వ్యవహారం బయటకు రాకుండా కప్పిపుచ్చాలని యత్నాలు జరిగినట్లు రుజువైతే అది నిక్సన్‌ను పదవినుండి తొలగించడానికి ఆయనను అభిశంసించడానికి అనంతరం సెనేట్ ఆయనను విచారణ చేయడానికి దారితియవచ్చునని కాంగ్రెస్ వర్గాలవారు చెప్పారు

నేడు వైట్ హౌస్ తన వైఖరిని కొంత మార్చుకున్నది స్వర్ణంగానే వైట్ హౌస్ యీ రికార్డుల పతులను కాక్స్‌కు అందచేసే అవకాశం లేదని తాను చెప్పలేదని జరాల్ వారన్ అన్నారు అయితే యీ రికార్డుల పతులను అప్పగించాలని చట్టరీత్యా నిక్సన్‌పై ఒత్తిడి తీసుకురావడం సాధ్యం కాదని కూడా జరాల్ వారన్ అన్నారు

యాకు అవశ్యం కావలసిన వసువులేవీలేవు. ఆస్ట్రేలియా పారిశ్రామికంగా, సాంకేతికంగా వైజ్ఞానికంగా పాశ్చాత్యరాజ్యాలతో సమానంగా ఎంతో అభివృద్ధి చెందినదేశం. సహజ సంపదలు అపారంగా ఉన్నాయి. మనల్ని పోత్సహించడం కోసం ఏవో కొన్నిసరుకుల్ని ప్రోత్సహించడం కోసం ఏవోకొన్ని సరకుల్ని దిగుమతి చేసుకోవాలికాని నిజంగా అవసరాలుండికాదు. మనకు మాత్రం ఆస్ట్రేలియా నుండి బాలాకాలంగా గోధుమల నుండి యంత్ర పరికరాలవరకు ఎన్నోకావాలి. ఆసియాలో సముచిత స్థానం సంపాదించుకోవాలని, సంబంధాలు పెంచుకోవాలని రాజకీయ అవసరాలకోసం ఆస్ట్రేలియా ప్రయత్నిస్తుంది కనుక ఆర్థికంగా మనకు తోడ్పడడానికి శ్రీ విట్లామ్ సుముఖంగా ఉన్నారు. ఏది ఏమైనప్పటికి మనదేశానికిది కొత్త అవకాశం దొరికిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాజ్యతంత్ర దక్షతతో వ్యవహరిస్తే ఆసియాలో మనప్రాబల్యాన్ని క్రమంగా విస్తరింపజేసుకోగలం. శ్రీ విట్లామ్ పర్యటన ఫలప్రదంగా ముగిసింది.

క్రీడాభూమి

ఒబైదుల్లా గోల్డ్‌కప్ క్వార్టర్ ఫైనల్ ఆట గోలులేని 'డ్రా'

భోపాల్ జూన్ 6 యు.ఎన్ ఐ)

4వ ఒబైదుల్లా ఖాన్ హాకీ గోల్డ్‌కప్ టోర్నమెంట్‌లో రాంపియన్సయిన పోలీసులకీ కర్ణాటక జట్టు మిరిడుకు చెందిన ఎయిస్ సెంటర్ జట్టుపై ఒక్కగోలుకూడా కొట్టలేకపోవడంతో నేడు క్వార్టర్ ఫైనల్ ఆట గోలులేని డ్రా అయింది.

పోలీస్ ఎలక్ట్రికల్స్ జట్టు మంచిస్థైర్యంతో గెలవవలసినదే కాని మిరిడ్ జట్టు నిర్లేదృష్ట మన డిఫెన్స్ ఆట ఆడారు. రాంపియన్ జట్టు మొదటనుండి గట్టిగా దాడి చేసూనే వచ్చినది కాని లాభంలేకపోయింది.

* * * *

సోకరేలింగ్ హోటల్‌లో ఈస్ట్‌బెంగాల్ గెలుపు

కలకత్తా జూన్ 6 (యు ఎన్ ఐ

సీనియర్ డివిజన్ సోకరేలింగ్ హోటల్ ఈస్టుబెంగాల్ నేడు పోలీసు జట్టును 4-0 స్కోరుతో ఓడించినది ఈ ఆట ఏకపక్షంగా సాగిపోయింది. ఈస్టు బెంగాల్ జట్టు మొదట సగంలోనే ఒకగోలుసాధించినది మిగతా గోల్స్ తర్వాతసాధించారు

* * *

విశాఖ స్టేడియం రెండునెలల్లో సిద్ధం

విశాఖపట్నం, జూన్ 6 (యు ఎన్ ఐ)

విశాఖపట్నంలో నిర్మాణంలోనున్న స్టేడియం రెండునెలలలో పూర్తవుతుందని జిల్లాకలెక్టర్ శ్రీ యస్.ఎన్. అవస్థి తెలిపారు

* * *

ఎం.డి.ఎఫ్. ఫుట్‌బాల్ సెమీ ఫైనల్ డ్రా

మదురై, జూన్ 6 (యు ఎన్ ఐ)

ఎం డి ఎఫ్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో జలంధర్‌కు చెందిన సరహద్దు రక్షణదళం జట్టు ఐ.టి.ఐ మధ్య మూడవ పర్యాయం నేడు జరిగిన సెమీఫైనల్ ఆట చెరొక గోలు చయిదంతో డ్రా అయింది తొలి రెండు పోటీలు గోలులేని డ్రా అయినవి

రెండు జట్లు స్కోర్ వివరంలో సరిసమానంగా ఉన్నాయి అలతో ఎ. యస్ ఎఫ్ జట్టు ఆధిక్యం వదర్శించినదే కాని తమకు దొరికిన అవకాశాలన్నిటిని పాడుచేసుకున్నది

ఐ టి ఐ తొలుత మందకొడిగా ఉన్నా క్రమంగా పుంజుకున్నది

* * * *

మన థామస్‌కప్ జట్టుకు సింగపూర్‌లో విజయం

సింగపూర్ జూన్ 6 (ఎ పి)

థామస్ కప్ పోటీలకోసం ఉద్దేశించిన భారత జట్టు సింగపూర్ యూత్ జట్టుతో నిన్న రాత్రి ఆడిన పే ప్లిమ్మాచ్ గెలుచుకున్నది.

జాన్‌బాన్ చతుర్లో మాత్రం భారత ఆటగాడు అనిల్ పర్యాయ 15-6 18-18, 15-7 స్కోరులో ఓడిపోయాడు ఇతర పోటీలలో దీపూహెచ్-ఓంగలియాంగ్ లియామ్‌సు 17-16 15-3 స్కోరుతో నెగ్గారు

నగరంలో నిషేధాజ్ఞలు మరోవారం పొడిగింపు

హైదరాబాద్, జూన్ 6

జంటనగరాలలో నిషేధాజ్ఞలను ఈనెల 8వ తేదీనుండి 16వ తేదీవరకు పొడిగిస్తూ నగరపోలీసు కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసారు

నగరంలో నేడు

సికిందరాబాద్‌లోని స్కందగిరి సుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో ఉదయం 9 గంటలకు యాగశాలలో పూజ హోమం దీపారాధన, యాగదానం దశదానం, గోదానం భూదానం 10-30 గంటలకు ఊరేగింపు పాణిపట్టి: కుంకుమార్చన, దీపారాధనం సాయంత్రం 4 గంటలకు 108 కలశపూజ, ప్రసన్నాభిషేక హోమం. దీప

బొంబాయిలో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ మహాసభలు ఏర్పాటు

డిస్పాచ్ జూన్ 6 (యుఎన్ఐ)

నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ తొలి మహాసభలు జూలై మొదటివారంలో బొంబాయిలో జరుగుతాయి

యూనియన్ కార్యదర్శి శ్రీ కె. సి. జోసెఫ్ నేడిక్కడ విలేకరులకు తెలిపారు. కాంగ్రెస్ అనుకూల విద్యార్థి సంఘాల ప్రతినిధులు లక్ష మందికి పైగా యీ మహాసభలకు హాజరు కాగలరని తాలగు రోజుల పాటు జరిగే ఈసభలకు బంగ్లాదేశ్, రష్యా ఫ్రాన్స్ దేశాలనుండి ప్రతినిధులు హాజరు కాగలరని భావిస్తున్నామని ఆయనన్నారు

బొంబాయి పి సి సి అధ్యక్షులు శ్రీ రంజిత్ దేశాయ్ ఆధ్వర్యంలో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేసారు. దేశంలోని అన్నిరాష్ట్రాలలోను తమ యూనియన్ శాఖలు ఉన్నాయని, కేరళ శాఖను కేరళ స్టూడెంట్స్ యూనియన్ అని, మన్ము పశ్చిమ బెంగాల్ శాఖను రాష్ట్ర పరిషత్ అని వ్యవహరిస్తున్నారని శ్రీ జోసెఫ్ చెప్పారు

సమస్యల పరిష్కారానికి ప్రజలతో కలసి పని చేయాలని సూచన

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, జూన్ 6

రాష్ట్రం ఎదుర్కొనే పలువంటి రాజకీయ సమస్య సందర్భంలోనైనా ప్రజల ఇబ్బందులను తొలగించడానికి కాంగ్రెస్ వాదులు ప్రజా బాహుళ్యంతో కలిసి పని చేసి, వారిలో విశ్వాసాన్ని కలగ చేయాలని మాజీ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు అన్నారు

ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పెద్దగా అన్నారు

శ్రీయుతులు కె రఘురామయ్య, బ్రహ్మానందరెడ్డి, శంకరగిరి పుష్పగుచుల ఇదు ప్రాంతాల నాయకులలో వున్న విభేదాల పరిష్కరానికి తొలవ తీసుకోవలసిన్నట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

మైసూర్ లాటరీ డ్రా 17వ తేదీకి వాయిదా

బెంగుళూరు, జూన్ 6

మైసూరుస్టేట్ లాటరీ 5వ డ్రా ఇది నెలలో ప్రకటించినట్లు ఈనెల 10న కాక ఈనెల 17న జరుగుతుంది

మూడు సిరీస్‌లోనూ ప్రథమ బహుమతిగా ఒక లక్ష రూపాయలు ఇస్తారు.

ఈ లాటరీలోని మొత్తం 8526 బహుమతుల మొత్తంవిలువ 11,15,340 రూపాయలు.

ఈ 5వ డ్రా ఈనెల 17న తరువాయి 10 గంటలకు బెంగుళూరులోని విధానసౌధ భవనంలో జరుగుతుందని బెంగుళూరులోని అడ్వర్టైజింగ్ సేల్స్ ప్రమోషన్ తంపెని తెలియజేసింది.

ఆంధ్రలో మరో 24 కాలేజీలకు జాతీయ సేవాపథకం విస్తరణ

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, జూన్ 6

వచ్చే విద్యాసంవత్సరం జాతీయ సేవా పథకాన్ని మరో 24కళాశాలలకు విస్తరింపజేయాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ ఎల్. బులయ్య అధ్యక్షతన నిన్న ఇక్కడ సమావేశమైన జాతీయసేవా పథకం సలహాసంఘ సమావేశంలో నిర్ణయం గైకొన్నారు. ఒకమహిళా కళాశాలలో కూడా దీనిని ప్రవేశపెడతారు

ప్రస్తుతం ఈ పథకాన్ని 16 కళాశాలలో ప్రవేశపెట్టారు. ఈ పథకం క్రింద ఒక్కొక్క కళాశాలలో పందిమంది విద్యార్థులను చేర్చుకుంటారు.

"కరువునివారణ కార్యక్రమంలో యువకుల కృషి" పథకంక్రింది జాతీయ సేవా పథకం అమలులోనున్న కళాశాల నుండి ఎంపికైన విద్యార్థులకొరకు వచ్చేసంవత్సరం ఆగస్టుమాసంలో శిబిరాలు నిర్వహించాలనికూడా సమావేశంలో నిర్ణయం గైకొన్నారు

గూడూరులో ఎరువుల గిడ్డంగి నిర్మాణానికై సమితి అధ్యక్షుని విజ్ఞప్తి

గూడూరు, జూన్ 6

వరంగల్ జిల్లా నర్సింపేట తాలూకా గూడూరుసమితి సర్వసభ్య సమావేశం ఇటీవల సమితి అధ్యక్షుడు శ్రీ ఐ పి జితేంద్ర రెడ్డి అధ్యక్షతన జరిగింది.

ఖరీఫ్ పంటలకు ప్రణాళికను గురించి ఈ సమావేశంలో చర్చించారు. ఖరీఫ్ ప్రణాళికను విజయవంతం చేయాలని బి. డి. ఓ శ్రీ కనకయ్యఆర్య సమితి రైతులకువిజ్ఞప్తి చేశారు.

ఖరీఫ్‌పంట కాలంలో పరిధాన్యంఉత్పత్తి పథకాన్ని గురించి వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎస్. శివారెడ్డి ఈ సమావేశంలో వివరించారు.

ఈ కార్యక్రమం క్రింద సమితిలోని 40 గ్రామాలలో అధిక దిగుబడినిచ్చే వరి విత్తనాలను సాగుచేయాలని ఆయన తెలియజేశారు

ఈ కార్యక్రమాన్ని అమలుజరపటంలో సహకారం అందజేయాలని సమితి అధ్యక్షుడు శ్రీ ఐ.పి జితేంద్రరెడ్డి శ్రీ శివారెడ్డిని కోరారు.

గూడూరులోని రైతులకు ఎరువులు తదితర అవసరాల వసతులు సరఫరాకై సూత్రంగా గోదామును ఏర్పాటుచేయాలనికూడా ఆయన కోరారు.

'చేనేత కార్మికులకు పూర్తి ఉపాధికల్పనకై టెక్స్‌టైల్ విధానం'

కేంద్ర ప్రణాళికామంత్రికి రాష్ట్ర ప్రతినిధివర్గం సూచన

న్యూఢిల్లీ జూన్ 6 (యుఎన్ఐ)

దేశంలోని చేనేత కార్మికులకు పూర్తి ఉపాధి లభించేలా చూసే నిమిత్తం టెక్స్‌టైల్ విధానాన్ని రూపొందించవలసిందిగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన చేనేత కార్మికుల ప్రతినిధివర్గం కేంద్ర ప్రణాళిక శాఖామంత్రి శ్రీ డి పి ధార్‌ను అభ్యర్థించారు ఈ ప్రతినిధి వర్గంలో శ్రీయుతులు పగడ కోటయ్య, టి రామకృష్ణయ్య ఉన్నారు

వ్యాపారం మందకొడిగా ఉన్న సమయంలో ఉత్పత్తులకోసం నిల్వల కోసం చేనేత బట్టల సహకార కార్మిక సంఘాలకు స్వతంత్రంగా ఉండే చేనేత కార్మికులకు తగినంత విత్తపాణపెట్టుబడికోసం రుణాలు సమకూర్చాలని వారు మంత్రిని అభ్యర్థించారు చీరల, దోతీలు కేవలం చేనేత మగ్గాపైనే తయారయ్యేలా ప్రత్యేకించాలని వారు కోరారు

ప్రతినిధివర్గం పెట్ట కేంద్ర పార్టమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె రమారామయ్యకూడా శ్రీ ధార్ వద్దకు వెళ్ళారు ప్రతినిధివర్గం శ్రీ ధార్‌కు 4వ పేజీలో మెమొరాండం సమర్పించారు

బట్టల విక్రయాలను కాపాడే నిమిత్తం, చేనేత పరిశ్రమ వయోజనాలను బలపరుతున్నారని ప్రతినిధివర్గం తన మెమొరాండంలో పేర్కొన్నది

పస్తులతో జీవితాలు గడుపుతున్న చేనేత కార్మికులకు వెంటనే సహాయం అందజేయవలసిందిగా శ్రీ రఘురామయ్య శ్రీ ధార్‌ను కోరారని శ్రీ పగడ కోటయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

టెక్స్‌టైల్‌మిల్లుల రోపిడినుండి చేనేత కార్మికులను కాపాడేనిమిత్తం వారికి నూలు సరఫరా తయారీకి ప్రత్యేకసంస్థ ఉండాలని శ్రీ ధార్ భావించారు

లక్షలాది చేనేత కార్మికులకు తగిన ప్రతిఫలం లభించేలా చూసేనిమిత్తం రంగు చీరలతోపాటు మరికొన్ని రకాల బట్టల తయారీని చేనేతమగ్గాలు ప్రత్యేకించే సమస్యను ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నదని శ్రీ ధార్ చెప్పినట్లు శ్రీ పగడకోటయ్య తన ప్రకటనలో వివరించారు.

ఈజిప్ట్, ఇజ్రేల్ చర్చలు జరపాలని అబ్బాఎబన్ సూచన

జెరూసలెం (ఇజ్రేల్) జూన్ 6 (ఎపి)

వచ్చేవు ఆసియా విభాగం పరిష్కారానికి అగ్రరాజ్యాలతు ఐక్యరాజ్యసమితిని సాయం కోరకూడదు కూడా ఇజ్రేల్‌తో చర్చలు జరిపవలసిందిగా ఇజ్రేల్ విదేశాంగ మంత్రి అబ్బా ఎబన్ ఈజిప్టుకు సూచించారు

ఇజ్రేల్ అధికార పక్షమైన లేబర్‌పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ ఈజిప్టు, ఇజ్రేల్ జైళ్ళలోని ఖైదీల పరస్పరయింపు జరపాలనీ నిరంతరంగా ఉభయ దేశాలమధ్య ఉద్రిక్తత సడలకలదనీ ఆయన సూచించారు

56మంది లెబనాన్, సిరియన్ ఖైదీలను విడుదలచేసి, బదులుగా ముగ్గురు ఇజ్రేల్ పౌరులను స్వదేశానికి రప్పించుకున్నారు.

నగరంలో కర్ణాటక బ్యాంకు బ్రాంచి ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 6

రాష్ట్రంలో కర్ణాటక బ్యాంకు తొలి బ్రాంచికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ శ్రీ ఎమ్ ఆర్. పాయ్ ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు

ఆయన ఈ సందర్భంలో ప్రసంగిస్తూ ఈ బ్రాంచి రాష్ట్రంలోని ప్రజల అవసరాలను తీర్చడానికి కృషి చేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ప్రణాళిక శాఖ కార్యదర్శి శ్రీ బి పి ఆర్. విఠల్ మాట్లాడుతూ, రాష్ట్రంలో బ్యాంకుల అవసరాన్ని గురించి ప్రణాళిక శాఖ సమగ్రమైన సర్వేను జరిపి వాటి స్థాపనకు సంబంధించిన ఒక నివేదికను తయారు చేసిందని చెప్పారు.

తొలత బ్యాంకు చైర్మన్ శ్రీ కె ఎస్. ఎస్. ఆదిగా ప్రసంగిస్తూ ఈ బ్యాంకు తన్నుతరహా వ్యవసాయ రుణాలకు తోడ్పాటుగా ఉండుందని అన్నారు.

కుమాగమంగళం మృతి పట్ల ఆదిలాబాద్ పౌరుల సంతాపం

ఆదిలాబాద్, జూన్ 6

ఢిల్లీ విమాన ప్రమాదంలో కేంద్రమంత్రి మోహనకుమార మంగళం మృతి చెందడం పట్ల సంతాపం ప్రకటిస్తూ ఇక్కడ జరిగిన బహిరంగసభలో ఒక తీర్మానాన్ని ఆమోదించారు

శుక్రవారంనాడు ఇక్కడ మునిసిపల్ పార్కులో జరిగిన ఈసభకు స్థానిక శాసనసభ్యుడు శ్రీ మసూద్ అహ్మద్ ఖురేషీ అధ్యక్షత వహిస్తూ దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టంచేసి సోషలిజం సాధించడానికి సాగుతున్న మహోద్యమానికి ఆయన మృతివల్ల తీవ్రమైన నష్టం వాటిల్లినదని అన్నారు.

మాజీ శాసనసభ్యుడు శ్రీ జి. శ్రీహరి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు శ్రీ పి శంగారెడ్డి కమ్యూనిస్టు నాయకుడు శ్రీ రాజచంద్రరావు, ఉద్యోగేటు శ్రీ ఇస్మాయిల్ ఖురేషీకూడా ప్రసంగించారు.

ఎలబాక గ్రామంలో అగ్నిప్రమాదం

63 ఇళ్ళు, ధాన్యం నిల్వలు పరశురామప్రీతి

హైదరాబాద్, జూన్ 6 (పి టి ఐ)

ఇక్కడకు 80 కిలోమీటర్ల దూరంలోని ఎలబాక గ్రామంలో గతవారం అగ్నిప్రమాదం సంభవించి, 63 కుటుంబాలవారు నిరాశ్రయులైనారు

ధాన్యం నిల్వలు, గడ్డివాములు కూడా పరశురామప్రీతి అయినాయి

అగ్నిప్రమాదంలో నష్టమైన ఆస్తివిలువ రెండులక్షల రూపాయలకు పైగా ఉంటుందని అంచనా

'ఢిల్లీ విమాన ప్రమాదం దృష్ట్యా కరణ్ సింగ్ రాజీనామా చేయాలి'

సోషలిస్టు పార్టీ కార్యదర్శి మధు దండావతే సూచన

కోజికోడ్ జూన్ 6 (పిటిఐ)

48మంది మృతికి కారణమైన ఢిల్లీ విమాన ప్రమాదానికి పూర్తి బాధ్యతనుఒప్పుకుంటూ పౌర విమానయాన శాఖ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ రాజీనామా చేయాలని సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యుడు శ్రీ మధుదండావతే కోరారు.

కొంతకాలంగా విమాన ప్రమాదాలు అనేకం సంభవించినందున, మంత్రి తన బాధ్యతనుండి తప్పుకోవడానికి వీలులేదని ఇక్కడ సోషలిస్టుపార్టీ రాష్ట్ర సదస్సులో ప్రసంగిస్తూ శ్రీ దండావతే చెప్పారు.

నాగర్‌కోయిల్ వద్ద కారు ప్రమాదంలో నలుగురి మరణం

నాగర్‌కోయిల్, జూన్ 6

నాగర్ కోయిల్‌కు 12 కిలో మీటర్ల దూరంలో ఒక కారు ఎక్స్‌ప్రెస్ బస్సును ఢీకొన్న కారులోని నలుగురు వ్యక్తులు మరణించారు డ్రైవరు తోసహా కారులో ప్రయాణం చేస్తున్న మరి నలుగురికి గాయాలు తగిలాయి

చౌక దుకాణాల నుండి సేకరించి బయట అమ్ముతున్న బియ్యం జప్తు

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, జూన్ 6

చౌకదుకాణాలలో విక్రయించే బియ్యాన్ని తీసుకొనివచ్చిబయటమార్కెట్లో అధిక ధరకు విక్రయిస్తున్న ఏడుగురు వ్యక్తులవద్దనుండి సివిల్ సప్లయ్ అధికారులు ఈ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఆహారధాన్యాల కార్పొరేషన్ సరఫరా చేసే ముతక బియ్యాన్ని చౌకదుకాణాలలో రూపాయ ఎనిమిది పైసలకు కిలో చొప్పున విక్రయిస్తున్నారు సన్న బియ్యమయితే రూపాయి 27 పైసల చొప్పున విక్రయిస్తున్నారు.

అయితే ఈ వర్తకులు కొందరు వ్యక్తులను మ్యాలలోనిలిపి ఈ బియ్యం ఖరీదు చేసి బయట తమ దుకాణాలలో ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు

సంగర్ పటేల్ మార్కెట్‌లో ఏడు దుకాణాలలో ఈ విధంగా విక్రయించడానికి పెట్టిన పదమూడున్నర కిలోల బియ్యాన్ని సివిల్‌సప్లయ్‌శాఖ అధికారులు నిన్న స్వాధీనంచేసుకొని ఈ దుకాణదార్లపై కేసులుపెట్టారు.

ఈ దుకాణాలలో ముతక బియ్యం రూపాయ ముప్పావలకు కిలో చొప్పున సన్నబియ్యం రెండు రూపాయలకు కిలో చొప్పున విక్రయిస్తున్నారని సివిల్ సప్లయిస్‌శాఖ జిల్లా అధికారి శ్రీ పట్టాభి రామయ్య చెప్పారు.

హరిజన యువతులను అరెస్టుచేయగా పోలీస్ స్టేషన్‌పై ప్రజలదాడి

అమృతసర్, జూన్ 6 (పి.టి.ఐ)

ఇక్కడకి 12 కిలోమీటర్ల దూరంలోని మజీతా పోలీసుస్టేషన్‌పై సుమారు 400 మంది హరిజనులు మొన్న దాడిజరిపి రాళ్ళు రువ్వగా సబ్‌ఇన్‌స్పెక్టర్ తీవ్రంగా గాయపడ్డారు.

ప్రజా సమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు మొదట లాఠీఛార్జి తదుపరి గాలిలోకి కాల్పులు జరిపారు.

గాయపడిన సబ్‌ఇన్‌స్పెక్టర్‌ను స్పృహలేని స్థితిలో ఆసుపత్రిలో చేర్చారు.

ఒక చోరీకేసు సందర్భంలో ముగ్గురు హరిజన యువతులను అరెస్టుచేయగా: హరిజనులు ఆగ్రహావేశంతో పోలీసు స్టేషన్‌పై దాడి జరిపారు.

అయువతులు తాము పనిచేసే ఇంటిలో 24తులాల బంగారం అపహరించారన్న ఆరోపణపై అరెస్టుచేశామని మజీతా పోలీసులు తెలిపారు

పోలీసుస్టేషన్‌పై దాడిలో కిటికీఅద్దాలు తలుపులు మంచినీటిపంపు ధ్వంసమైనవి ఆయటిగోడను కొంతమేరకు ప్రజాసమూహం తొలగించివేసినది.

విశాఖలో వాతావరణ కాలుష్య నివారణ సంఘ స్థాపనకు సన్నాహాలు

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, జూన్ 6

రాష్ట్రంలో తొలిసారిగా వాతావరణ కాలుష్య నివారణ సంఘాన్ని ఏర్పాటుచేస్తున్నారు

వాతావరణ కాలుష్య నివారణలో ఎదురయ్యే సమస్యలగురించి పరిశీలించ డానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం నియమించిన అధ్యయన బృందం గిత్ర కాత్ర ఇక్కడ సమావేశమై ఈ నిర్ణయం గైకొన్నది. బృందం కన్వీనరు ప్రొఫెసర్ బి సుందర రామారావు అధ్యక్షత వహించారు ఒక పద్ధతి, ప్రణాళిక లేకుండా పట్టణం విస్తరించడం, పరిశ్రమల సంఖ్య పెరిగిపోవడం వల్ల వాతావరణం కలుషితమవుతున్న విషయం గురించి ఈ సంఘం ప్రజలకు వివరిస్తుంది అందుకోసమై విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రజ్ఞులనేకాకుండా, పరిశ్రమలు, మిగతా సర్వీసు సంఘాల ప్రతినిధులను దీనిలో సభ్యులుగా చేర్చుకుంటారు.

ప్రతి సంవత్సరం జూన్ 5వ తేదిని "ప్రపంచ వాతావరణ కాలుష్య నివారణ దినం"గా పాటించాలని సమావేశంలో ప్రజలను అభ్యర్థించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం వాతావరణ కాలుష్య నివారణ తాలూకు అధ్యయన కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయవలసిందిగా కేంద్ర పభుత్వాన్ని యూనివర్సిటి గ్రాంట్స్ కమిటీని సమావేశంలో అభ్యర్థించారు.

సూపర్ వైజర్ల సమ్మె వల్ల కొచ్చిన్ రేవులో కార్యకలాపాల స్తంభన

కొచ్చిన్, జూన్ 6 (యు,ఎన్,ఐ)

కొచ్చిన్‌రేవు సిబ్బందిలో పోర్టు సూపర్ వైజర్లు మూడురోజులనుండి జరుపుతున్న సమ్మెవల్ల రేవులో నౌకలకు సరుకులు ఎత్తడం నౌకలనుండి సరుకులు దింపడం కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోయాయి.

కొచ్చిన్ రేవుకు చేరిన 15నౌకలలో తొమ్మిదినౌకలను ఇతర రేవులకు మళ్ళించినట్లు అధికారవర్గాలవారు తెలిపారు

రేవుకార్మికులలో కొందరు పోర్టర్లను, సూపర్ వైజర్లను పెరాన్ చేయడం సమ్మె కారణమైంది. రేవుకార్మికులు సమ్మెచేయడంలేదని ట్రేడ్ యూనియన్ నాయకులు ఒకరు చెప్పారు.

ప్రాచీన సంప్రదాయపునరాగమనం

'నాగ్రా', 'మిస్రా'ల యొక్క సాంప్రదాయిక ఆకర్షణలకు వినూత్న సొగసులను కూరుస్తున్నాయి మహత్‌లాల్ వారి 'మెఫ్రిన్' డ్రెస్ మెటీరియల్స్.
పాలియెస్టర్ మరియు కాటన్ అద్వితీయంగా మేళవింపబడిన 'మెఫ్రిన్',
